క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ : మురుగుడు లావణ్య

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి నిడమర్ రోడ్లోని అరవిందా హైస్కూల్ ఆవరణలో రంజాన్ పర్వదినాన్ని పరిష్కరించుకొని గురువారం ముస్లిం మహిళ సోదరీమణులు, ముస్లీం సోదరులు వేరువేరుగా రంజాన్ సామూహిక ప్రార్దనలు నిర్వహించారు. మత పెద్ద రంజాన్ ఈద్ నమాజ్ జరిపించారు. మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ అభ్యర్థిని మురుగుడు లావణ్య, సత్యం దంపతులు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమలతో కలిసి ఈద్ నమాజులో వేర్వేరుగా పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అభ్యర్థిని లావణ్య మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర, సోదరీమణులు ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనాల కలయికే రంజాన్ మాసం అన్నారు.

రేపు తాడికొండ అడ్డరోడ్డులో ప్రజా గళం

విశాలాంధ్ర-తాడికొండ: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం తాడికొండ అడ్డరోడ్డులో ప్రజాగణం కార్యక్రమం జరగనుంది. తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. జనసమీకరణ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హాజరుకానున్నట్లు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పార్కిన్సన్స్ వ్యాధి భారతదేశంలో వేగంగా పెరుగుతున్న నరాల సంబంధిత వ్యాధి అని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ న్యూరాలజిస్ట్, ఏపీ ఎన్ఎస్ఏ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ అన్నారు. పార్కిన్సోనిజం వ్యాధిపై అవగాహన కల్పించేం దుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన 'ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. 60 ఏళ్లు పైబడిన వారిలో 1శాతం మంది పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్నారని, ఈ మేరకు గురువారం న్యూరో సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హాస్పిటల్ ఆవరణలో పార్కిన్సన్స్, ఎండీఎస్ క్లినిక్ అనే ప్రత్యేక ఓపీడీ క్లినిక్ను ప్రారంభిం చారు. అనంతరం పార్కిన్సన్స్ వ్యాధి లక్షణాలు, కారణాలు, చికిత్సలు గురించి డాక్టర్ విజయ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. వణుకు, మాట తడబడటం, నడక మందగించటం, తూలుడు, తరచూ పడిపోవటం, మల బద్దకం, నిద్ర వంటి సమస్యలు దీని ముఖ్య లక్షణాలు అని పేర్కొన్నారు. చీఫ్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎన్.శ్రీనివాస రావు మాట్లాడుతూ పార్కిన్సన్స్ వ్యాధికి డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ అనే అధునాతన చికిత్సా విధానాన్ని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో త్వరలో ప్రారంబిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరో టీమ్ డాక్టర్ బి.ఉషా కిరణ్, డాక్టర్ వై.రామచంద్ర, పాల్గొన్నారు.

వినూత్న కథాచిత్రం 'లవ్‌మౌళి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వినూత్న కథనంతో విభిన్న తరహాలో రూపొందిన చిత్రం 'లవ్‌మౌళి' చిత్రమని చిత్ర కథా నాయకుడు నవదీప్ అన్నాడు. గురువారం సాయంత్రం నగరంలోని ఫీనిక్స్ మాల్‌లో జరిగిన లవ్‌మౌళి చిత్ర ప్రచార యాత్ర, ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమ ంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఈవీవీ యువ కళావాహిని అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. నవదీప్ మాట్లాడుతూ ఇంటెన్స్ ప్రేమ కథాచిత్రమన్నారు. చిత్ర కథానాయికలు పంఖురి గిద్వానీ, భావనా మాట్లాడుతూ వైవిధ్యమైన కథనంతో రూపొందిన చిత్రం లవ్‌మౌళి అన్నారు. ఈవీవీ యువ కళావాహిని అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చిత్ర యూనిట్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్, ఫీనిక్స్ మహల్ ప్రతినిధులు చైతన్య, నాగరాజు, మైత్రీ మూవీస్ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరరావు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలో ఈ నెల 7వ తేదీన యాజలి గోపి ని హత్య చేసిన వల్లెపు చైతన్య ను గురువారం పొన్నూరు అర్బన్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెనాలి డీఎస్పీ రమేష్ బాబు స్టేషన్లో మీడియా సమావేశంలో వెల్లడించారు. రౌడీ షీటర్ అయిన యాజలి గోపి, చైతన్య కలిసి మద్యం సేవించి గతంలో వాదులాడుకున్నారని ఈ నేపథ్యంలో గోపి తనను హత్య చేస్తాడని ముందస్తుగా మద్యం మత్తులో ఉన్న గోపీని రాయితో చితకబాది చంపినట్లు తెలిపారు.

టొయోటా కిర్లోస్కర్ మోటర్ నుంచి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్

విశాలాంధ్ర-గుంటూరు: భారతదేశంలో తమ బలమైన, పూర్తి శ్రేణి వైవిధ్యమైన ఎస్యూవీ లైనప్‌కు డైనమిక్ జోడింపుగా పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ విడుదల చేసింది. ఎ-ఎస్యూవీ విభాగంలోకి కంపెనీ రీఎంట్రీని గుర్తు చేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉంది. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0లీ టర్బో, 1.2లీ పెట్రోల్, ఈ-సీఎన్జీ ఎంపికల్లో అందుబాటులో ఉంది. 1.0లీ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందు బాటులో ఉంది. తద్వారాపవర్, పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్‌లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2లీ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్‌లో వస్తుంది. 1. 2లీఈ-సీఎన్జీ 5స్పీడ్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుంది.

టీడీపీలో చేరిన జగన్ సన్నిహితుడు

విశాలాంధ్ర-మంగళగిరి: ముఖ్య మంత్రి జగన్ సన్నిహితుడు, మంగళగిరి రూరల్ మండలం కురగల్లు గ్రామానికి చెందిన ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు కట్టెపోగు బసవరావు ఆధ్వర్యంలో 10 మంది టీడీపీలో చేరారు. జగన్‌కు సంఘీభావంగా ఇడుపులపాయ నుంచి విశాఖపట్నం వరకు బసవరావు 2వేల కి.మీ.లు పాదయాత్ర చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ విధానాలతో విభేదించి ఎస్సీ కమిషన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలో దళితుల అభివృద్ధి సాధ్యమని నమ్మి తాము టీడీపీలో చేరుతున్నట్లు చెప్పారు. వీరితో పాటు తాడేపల్లి రూరల్ ఉండవల్లి గ్రామానికి చెందిన లంకా భువన శేషగిరి చరణ్, కే.ఫణిశర్మ ఆధ్వర్యంలో 20 మంది పార్టీలో చేరారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నారా లోకేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గత ప్రభుత్వ హయాంలో దళితులకు అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్దరిస్తామనిచెప్పారు. ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం స్వయం ఉపాధిరుణాలు అందజేస్తామని లోకేష్ పేర్కొన్నారు.

ఇండియా కూటమి బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి: దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరి నగరంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ నేడు ఇండియా కూటమి బహిరంగ సభ ఉదయం 10 గంటలకు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించినట్లు చిన్ని తిరుపతియ్య తెలిపారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి శ్రీనివాస రావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు రఘు వీరారెడ్డి, ఇండియా కూటమి అభ్యర్థులు హాజరవుతు న్నట్లు ఆయన వెల్లడించారు. మే నెల 13వ తేదీ జరగ నున్న ఎన్నికలు దేశ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలని అన్నారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు జరగాలన్న ముస్లింలు, క్రైస్తవులపై, జరుగుతున్న దాడులు అరికట్టాలన్న అమరావతి రాజధానిగా కొనసాగాలన్న ప్రత్యేక హోదా విభజన హామీలు విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్ ఫ్యాక్టరీ, రావాలన్నా ఇండియా కూటమి అభ్యర్థులు గెలిపించుకోవాలన్నారు. బహిరంగ సభకు నాయకులు కార్య కర్తలు అధిక సంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని చిన్ని తిరుప తయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వర రావు, ఏఐటీయూసీ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగిన నేత చంద్రబాబు మాత్రమే : నారా లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి: ముఖ్యమంత్రి జగన్ పాలనలో దారితప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టగలిగిన నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని యువ నేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లి రూరల్ చిర్రావూరు, గుండిమెడ రచ్చబండ సభలో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎస్సీలకు గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 27 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిపేసిన దళిత ద్రోహి జగన్. మేం ఉచిత ఇస్తే ఆనాడు ఇసుకను పందికొక్కుల్లా తినేస్తున్నారన్న జగన్.. నేడు బకాసురుడిలా ఇసుకను మేసేస్తున్నారు. మంగళగిరి ఒక్క పరిశ్రమ రాదని చెప్పడానికి ఎమ్మెల్యే ఆర్కేకి సిగ్గు లేదా? ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. గుండిమెడ గ్రామాన్ని పంచాయితీగా మార్పుచేస్తాం. గుండిమెడకు ఉపాధి హామీ పథకం అమలయ్యేలా చూస్తామని లోకేష్ చెప్పారు. చిర్రవూరు గుండిమెడ వాసులు తమ సమస్యలను లోకేష్‌కి తెలియజేశారు. లోకేష్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాస రావు, తాడేపల్లి మండల టీడీపీ, జనసేన అధ్యక్షులు అమరా సుబ్బారావు, గుండి మెడ గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, చిగురు పాటి సుబ్బారావు, లాల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయులు

విశాలాంధ్ర-తెనాలి : అట్టడుగు పేదల కోసం జీవితాంతం వారి సేవల్లో నిమగ్నమై, భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి నిరంతర కృషి చేసిన మహోన్నత నాయకుడు చంద్రరాజేశ్వర రావు చిరస్మరణీయులని వక్తలు నివాళులర్పించారు. తెనాలి సీపీఐ, ఏఐటీయూసీ, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం గాంధీనగర్ సీపీఐ కార్యలయ ప్రాంగణంలో చంద్రరాజేశ్వరరావు 30వ వర్ధంతి సభ జరిగింది. సభకు ఏఐటీయూసీ నాయకులు పరుచూరి వెంకటేశ్వర రావు అధ్యక్షత వహిం చారు. సీపీఐ సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ పేదప్రజలకు తన వంతు వచ్చిన వంద ఎకరాల భూమిని పంచిపెట్టిన ఘనత రాజేశ్వరరావుదేనన్నారు. సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మహనీయుడుచంద్రరాజేశ్వరరావు అన్నారు. నేటి కమ్యూనిస్టులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. రాజేశ్వరరావు భూపోరాట ఫలితంగానే భారతదేశంలో భూ సంస్కరణలు అమలు జరుగుతు న్నాయని వివరించారు. అధ్యక్షత వహించిన పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సి.ఆర్ తన జీవి తాన్ని బడుగు జీవులకోసం అంకితం చేశారన్నారు. సీపీఐ జిల్లా రాష్ట్ర జాతీయ నాయకుడిగా చేసిన పోరాటాలు ఉద్యమాలు గుర్తు చేశారు. సభా ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గాయకులు నీలాంబ్రం, పద్మజ ప్రభాకర్‌లు చంద్ర సంస్మరణ గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి ఛైర్మన్, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఎన్నికల ప్రచారాన్ని 30,31,32 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. నాదెండ్ల మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం, జిల్లా పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖరరావు సోదరి రాజ్యలక్ష్మి వార్డులలో ఇంటింటికి తిరిగి నాదెండ్ల మనోహర్‌ను, పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించవలసిందిగా కోరారు. కరపత్రాలను పంచుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని భవిష్యత్తులో ప్రజలకు అనేక పథకాలను అమలు పరుస్తారని చెప్పారు. డాక్టర్ మనోహరం మాట్లాడుతూ గతంలో మనోహర్ ఈ నియోజకవర్గంలో అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో ప్రజలకు చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని గ్లాసుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తెనాలి తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాటాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న నాదెండ్ల మనోహర్‌కు తమ ఓటు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించారని భవిష్యత్తులో కూడా రాష్ట్రం బాగుపడాలంటే ఈ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

తటస్థ ప్రముఖులతో నారా లోకేష్ భేటి

విశాలాంధ్ర-మంగళగిరి: రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరికి చెందిన తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ గురువారం భేటీ అయ్యారు. మంగళగిరి 4వ వార్డులో నివసిస్తున్న జంజనం మల్లేశ్వరరావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలతో పాటు చేనేతలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చాక ఎండోమెంట్స్ వారికి ప్రత్యామ్నాయ భూమి చూపించి, దీర్ఘకాలంగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిచ్చేలా తాము చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చేనేతల ఎదుర్కొంటున్న సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం చూపుతామని యువనేత హామీ ఇచ్చారు. 14వవార్డుకు చెందిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాండ్రు శ్రీనివాసరావును కార్యాలయంలో యువనేత కలుసుకున్నారు. ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని నారా లోకేష్ మంగళగిరి అంజుమన్-యి-హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు.

మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సామాజిక సంస్కరణల నాందికర్త, మహిళల విద్యాభివృద్ధి రూపకర్త మహాత్మా జ్యోతిబా పూలే దేశంలో మానవాళి ఉన్నంత వరకు సమ సమాజ స్థాపన స్ఫూర్తి ప్రధాతగా చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు200 సంవత్స రముల క్రితం అనాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో ఊహ కందని విధంగా మహిళలను విద్యావంతులుగా తీర్చటానికి విద్యాలయాలను ప్రారంభించటం, మూఢ నమ్మకాలు, కులవివక్షత నిర్మూలనకు సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి పెద్దిరోజా, జిల్లాసాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు మధు సూదనరావు, సాధికారిత అధికారి వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

గుంటూరు కార్పొరేషన్: సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని ఏపీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్‌లు అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు తెలిపారు. నివాళులర్పించిన వారిలో కన్నా మాస్టర్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కోలా అశోక్ ఉన్నారు.

తాడేపల్లి: తాడేపల్లి కుంచనపల్లిలోని టీడీపీ మండల కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, ప్రాతూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్, అమ్మిశెట్టి కిరణ్మయి, కొలంటి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి: తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు దారా దాసు, నాగేశ్వరరావు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

తెనాలి : తెనాలి పట్టణంలో గురువారం వైసీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు ఊరేగింపుగా వెళ్ళి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని జ్యోతిరావు జీవిత విశేషాలను, ఆయన చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదనందిపాడు: ఆనాటి సమాజంలోని కుల వివక్షత, అంటరానితనంపై పోరాటం చేసి వెనకబడిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల వారి హక్కుల సాధన కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త, ఆధునిక సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా గురువారం పెదనందిపాడులోని తేళ్లనారాయణ విజ్ఞాన కేంద్రం నందు ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. మహిళల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, విద్య ద్వారానే సామాజిక అసమానతలను రూపుమాపవచ్చు అని నమ్మి బాలిక విద్య కోసం అనేక పాఠశాల స్థాపించారని తెలిపారు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి, సమసమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దొప్పల పూడి రమేష్ బాబు, కొత్త వెంకటశివరావు, పి భువనేశ్వరి, నల్లమోతు భారతి, మణి టీచర్, జంపని రామారావు, చుక్క యానాదులు, మర్రి లక్ష్మీ,, గుగ్గిలం సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం : వివక్షకు వ్యతిరేకంగా.. సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త, సామాజిక దార్శనికులు మహాత్మ జ్యోతిరావు పూలే అని వైసీపీ నగర యువజన విభాగం మాజీ అధ్యక్షుడు ఏలిక శ్రీకాంత్ యాదవ్ కొనియాడారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా స్థానిక అరండల్‌పేటలో ఉన్న ఆయన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల, లింగ, వివక్షకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామా జిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే పూలే ఆలోచన విధానాన్నే స్ఫూర్తిగా తీసుకుని జగనన్న ప్రభుత్వం పరిపాలన చేస్తుందని శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో44వ డివిజన్ అధ్యక్షుడు మర్రి వెంకట్రావు యాదవ్, బత్తుల వెంకటేశ్వరరావు, దామా శివప్రసాద్, పాస్యం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం : బహుజనుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో ముందుకు సాగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బడుగుల బంధువుగా మారారని ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. పూలే 196వ జయంతి వేడుకలు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాల యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం...దిగువ కులాలకు సమాన హక్కుల సాధన కోసం సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు పూలే అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, ఓర్సు శ్రీనివాసరావు, షేక్ రబ్బాని, తియ్యగూర వెంకటరెడ్డి, మాదాసు కిరణ్ పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం : నాటి సమాజంలో బడుగుల పట్ల నెలకొన్న అసమానతలు తొలగించేందుకు అక్షర చైతన్యాన్ని అందించిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పగల ప్రకాష్ ప్రశంసించారు. స్థానిక అరం డల్‌పేటలో ఉన్న భీమ్ భారత రాష్ట్ర కార్యాలయంలో పూలే 196వ జయంతి వేడుకలు పాగళ్ల ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాగళ్ళ ప్రకాష్ మాట్లా డుతూ భారతదేశంలో మొట్టమొదటి సాంఘిక సంస్కర్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడుగా మానవతావాది జ్యోతిరావు పూలే స్త్రీల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి బ్రాహ్మణ వితంతువులకు పురుడు పోసి వారి సంక్షేమం కోసం పాటుపడిన గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో శిఖ సురేష్, అంకం శ్యామ్, కోటేశ్వరరావు టి. సతీష్, బోరుగడ్డ విల్సన్ రాజు, దొడ్డ రాజేంద్రప్రసాద్, సీహెచ్. కోటేశ్వరమ్మ, షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం : భారతదేశంలో అంటరానితనం,

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేనా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక హిందూ కాలేజీ సెంటర్ నందు ఉన్న పూలే విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వం బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా పోరా టం చేయడంలో మహాత్మ జ్యోతిరావు పూలే కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఎవరైతే మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను నియమిస్తారో వారికి త్వరలో జరగనున్న 2024 ఎన్నికల్లో బహుజనులు ఓట్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఆర్ భగత్‌సింగ్, ఈమని ఉమా మహేశ్వరరావు, గుంటూరు శివయ్య, వట్టికూటి సాంబయ్య, ఇప్పర్ల ముత్తయ్య, వేంపాటి విజయలక్ష్మి, పెనుమాక రమాదేవి, కోసూరు లక్ష్మీ, మొర్ల వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదినం

విశాలాంధ్ర-తాడేపల్లి : పవిత్ర రంజాన్ పర్వ దినాన్ని మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పోలకం పాడులోని మస్జీద్ ఎ బిలాల నందు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని 30 రోజులు పాటు కఠిన ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చేసుకోవడం నిర్వహించారు. ఈ సందర్భంగా నమాజల అనంతరం ముస్లిమ్స్ సోదరులు ఆలిగానం చేసుకని ఒకరికి ఒక్కరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మత సామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయ కమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎండీ గోరె బాబు, భక్తులు పాల్గొన్నారు.

పొన్నూరు : పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు గురువారం రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ శుభా కాంక్షలు తెలిపారు. పరమ పవిత్రమైన రంజాన్ పండుగ సామరస్యానికి సర్వ మానవ సమానత్వానికి కరుణకు దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగని అన్నారు. రంజాన్ పండుగ మానవాళికి ఇచ్చే గొప్ప సందేశం అని అంబటి పేర్కొన్నారు. రంజాన్ రోజు ముస్లింలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

తాడికొండ: ముస్లిం సోదరులు గురువారం రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే ఆయా గ్రామాలలోని మసీదుల వద్ద నవాజును నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ర్యాలీగా ఈద్గా మైదానానికి తరలి వెళ్లారు. ఈద్గా మైదానంలో మత పెద్ద పేస్ మామ్ ఖురాన్ పట్టణాన్ని చదివి వినిపించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లామ్, పొన్నెకల్లు, రావెల, బేజాతపురం, నిదుముక్కల, ముక్కామల, లచ్చన్న గుడిపూడి గ్రామాలలో రంజాన్ జరుపుకున్నారు.

తుళ్లూరు: రంజాన్ పండుగ రోజు నమాజ్ చదివేందుకు రాజధాని లోని మిగులు భూముల్లో ఈద్గాకు స్థలం కేటాయించాలని రాయ పూడి ముస్లింలు కోరారు. చాలా ఏళ్ళ నుంచి ఈద్గా కేటాయింపు విషయమై ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసి విన్నవించా మని, ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈద్గా లేక పోవడంతో సీడ్ యాక్సెస్ రోడ్డు పై టెంట్ లు వేసి నమాజు చదువుకోవాల్సి వస్తోందని వాపోయారు. ఎన్నికల అనంతరం ఏర్పడే నూతన ప్రభుత్వ మైనా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. కాగా తుళ్లూరు, బోరుపాలెం, మందడంపెద పరిమి, తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు నిర్వహించారు. మసీదులలో ప్రార్థనలు జరిపారు. అన్నదాన కార్యమాలు నిర్వహించారు.

దుగ్గిరాల: మండల పరిధిలోని గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను గురు వారం ఘనంగా జరుపుకున్నారు. 30 రోజుల ఉపవాసం అనంతరం బుధవారం నెలవంక కనబడడంతో కఠిన ఉపవాస దీక్షలను విరమించారు. గురువారం ఉదయం నూతన వస్త్రాలను ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు జరిపగా, ఫేష్మామ్, హాఫీజ్‌లు ఖురాన్‌లోని వ్యాఖ్యలను విశ్లేషించారు. మండలంలోని దుగ్గిరాల, చిలువూరు, రేవేంద్రపాడు, పెదపాలెం, పెనుమూలి, కంఠంరాజు కొండూరు తదితరు గ్రామాల్లోని ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పేదలకు దాన ధర్మాలు చేశారు.

పొన్నూరు: పొన్నూరు పట్టణం ఇటీకంపాడు రోడ్డు ఈద్గా వద్ద గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పొన్నూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా మసీదు పెద్దలు ఖురాన్ చదివి మహమ్మద్ ప్రవక్త బోధలను భక్తులకు బోధించారు.

తెనాలి : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తెనాలి పట్టణంలో పరిసర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించుకు న్నారు. చెంచుపేటలోని ఈద్గ ఉదయం వేల సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని నియోజకవర్గ ప్రజలందరికి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రార్థనలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొనగా ఆయనకు ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికి ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. శివకుమార్ ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ప్రార్థనా ప్రారంభంలో ముస్లిం సోదరులతో కలిసి శుభసూచికంగా అల్లాని ప్రార్థిస్తూ పావురాన్ని ఎగురవేశారు. ఆయన మాట్లా డుతూ ప్రతి సంవత్సరం ఈద్గ వద్ద ప్రార్థనలు పరిసరప్రాంతాల నుండి కూడా ముస్లిం సోదరులు వచ్చి ప్రార్థనలో పాల్గొనడం తెనాలికే గర్వకారణం అన్నారు. ముస్లిం సోదరులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞ తలు తెలిపారు. ఉదయం నుండి ముస్లిం సోదరులు ఇతర స్నేహితులతో, పెద్దలకు ముబారక్ చెబుతూ ఆత్మీయ ంగా ఆలింగనం చేసుకుంటూ రంజాన్ సందర్భంగా అందరికి శుభం కలగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: నియోజకవర్గ పరిధిలోని తిక్కి రెడ్డిపాలెం గ్రామంలో బీజేపీ, జనసేన బలపరిచిన టీడీపీ అభ్యర్థి బి రామాంజనేయులు సూపర్ సిక్స్ ప్రయోజనాల గురించి వివరిస్తూ గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తిక్కిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ మాకినేని జగన్, పలువురు కార్యకర్తలు బూర్ల రామాంజనేయులు మద్దతుగా నిలిచారు. అనంతరం కొండేపాడు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేసిన మానవతా సంస్థ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రంజాన్ పండుగ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అమరావతి రోడ్డులో ఉన్న గుంటూరు ప్రభుత్వ ఛాతీ, జ్వరముల, సాంక్రమిక వ్యాధుల ఆసుపత్రి లో ఉన్న రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ సూపరింటెం డెంట్, సిబ్బందికి మానవత సంస్థ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా ఎగ్జిక్యూటివ్‌లు, మానవతా సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వివాదాలకు దూరంగా ఉండి ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ రావు అన్నారు. మండలంలోని వయ్యకల్లు, గుంటుపాలెం గ్రామాలలో కేంద్ర బలగాలతో గురువారం కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాలలోని ప్రజలు గుంపులుగా ఉండరాదని, పోలింగ్ రోజున 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలకు పాల్పడితే, పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఎస్ఐ చల్లా సురేష్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని, యువకులు, చదువుకునే విద్యార్థులు లేనిపోని గొడవల్లో తలదూర్చి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. నగదు, మద్యం పంపిణీలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.

20 ఏళ్లపాటు ముస్లీం విద్యార్థులకు ఉపకారవేతనాలు : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : ముస్లింలకు తనదైన రంజాన్ కానుక ప్రకటించారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక మైనార్టీ విద్యార్థుల చదువులకు అండగా నిలిచేందుకు కొత్తగా తన వ్యక్తిగతంగా ఉపకార వేతనాల కార్యక్ర మాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించి వారందర్నీ ఆనందశ్చర్యాల్లో ముంచెత్తారు. గురువారం వినుకొండ తిమ్మాయపాలెం రోడ్‌లోని ఈద్గా వద్ద మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ 30 రోజులుగా చేపట్టిన పవిత్ర ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ముస్లింల కోరికలన్నీ నెరవేరాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలానే తన వ్యక్తిగత స్థాయిలో పేద ముస్లిం విద్యార్థుల చదువు కోసం ఏటా 100 మందికి చొప్పున రాబోయే 20 ఏళ్ల పాటు ఉపకార వేతనాలు అందిస్తానని కీలక ప్రకటన చేశారు. 50 మంది బాలికలు, 50 మంది బాలు రకు ఉపకార వేతనాలు అందిస్తామన్నారు. ముస్లీంలు చేసిన ప్రార్థనల ద్వారా అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. వినుకొండ నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

రౌడీలు, కబ్జాకోరులు తప్ప వైకాపాలో ఎవరూ మిగిలే పరిస్థితి లేదు : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : కొంతకాలంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు చూస్తే రౌడీలు, కబ్జాకోరులు తప్ప అధికార వైకాపాలో ఎవరూ మిగిలేలా లేరని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ బెదిరించడం, దోచుకోవడం, దాడులు చేయడం, హత్యారాజకీయాలు, అబద్ధపు ప్రచారాలే ఆ పార్టీలో కొనసాగడానికి ప్రాథమిక అర్హతలుగా కనిపిస్తున్నాయని చురకలు వేశారు. గురువారం బొల్లాపల్లి మండలం గండిగనుముల పైతండా నుంచి 20 కుటుంబాలు, నూజెండ్ల మండలం ములకలూరు నుంచి 10 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరాయి. వినుకొండలోని పార్టీ కార్యాలయంలో జీవీ సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అలానే భయోత్పాతం సృష్టించి, దాడులతో గెలిచారన్నారు. పిన్నెల్లి, నంబూరి, బొల్లా, కాసు మహేష్ రెడ్డి, మనోహర్ నాయుడు, గోపి రెడ్డిలాంటి వాళ్లు అసలు ప్రజా స్వామ్యయుత రాజకీయాలనే అనర్హులని ప్రజలంతా మథనపడు తన్నారన్నారు. అందుకే పల్నాడుప్రాంతాన్ని కరవు పరిస్థితులుదాటించి సస్యశ్యామలం చేస్తే పార్టీకి, ప్రశాంత పల్నాడుకు భరోసా ఇచ్చే నాయకుల్నే ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, ఎంపీగా ఎన్నుకో వాలని ప్రజలకు జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

నమ్మక ద్రోహానికి నిలువెత్తు నిదర్శనం పోతిన మహేష్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పోతిన మహేష్ గజదొంగల పార్టీలో చేరి జనసేనను విమర్శిం చటం విడ్డూరంగా ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శిం చారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోతుల మహేష్ జనసేన పార్టీకి నమ్మక ద్రోహం చేశారని మండి పడ్డారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నాగబాబు, నాదెండ్ల మనోహర్, చివరకు జనసేన కార్యకర్తపై మాట్లాడాల్సి వచ్చినప్పుడు నోరు అదుపులోకి పెట్టుకొని మాట్లాలని సూచించారు. జనసేన పెట్టిన రాజకీయ భిక్షవల్లనే మహేష్ ఎదిగాడని, పార్టీ మారగానే జనసేన పెత్తందార్ల పార్టీగా మారిందా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల వైఎస్సార్ సీపీ దుర్మార్గ పాలనపై ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన మహేష్, అదే పార్టీ ఇప్పుడు ఎలా మంచిదైందని, తన ఉనికి కారణమైన జనసేనలో తప్పులు కనపడుతున్నాయా అని ప్రశ్నించారు. గతంలో పలుమార్లు నేను జనసేన పార్టీ నుండి బయటకు వెళ్ళిపోతే నాచేతిని కత్తితోటి నరకడమే అని ఆరోజు ప్రగల్భాలు పలికిన మహేష్ నయవంచకుడని విమర్శించారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రవాస భారతీయుడు భానుప్రకాష్ సహాయ సహకారాలతో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు కుంచనపల్లి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ చైర్మన్ ఎం కృష్ణారావు, ఫౌండేషన్ నిర్వాహకులు కొండవీటి ప్రసాదు, శ్రీనివాసరావు, సుబ్బారావు, పాల్గొన్నారు.

సలహాలు, సూచనలు, ఫిర్యాదులు తెలపండి

విశాలాంధ్ర-దుర్గి: దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు నూతనంగా శ్రీ చక్ర అర్చన పూజా టిక్కెట్టు రూ.500లు దేవస్థానం ప్రారంభించుటకు, లడ్డు ప్రసాదం ధర ప్రస్తుతం 80 గ్రాములు రూ.15లు ఉండగా లడ్డు ప్రసాదంను 100 గ్రాములు పెంచి లడ్డు ధర రూ.20లు చేయుటకు నిశ్చయించి ఉన్నాం. పూజా టిక్కెట్‌ని ప్రారంభించుటకు, లడ్డూ ధర పెంపు విషయంలోనూ భక్తులు ప్రజలు వద్ద నుండి సలహాలు, ఫిర్యాదులు, సూచనలను 15 రోజుల్లోపు సహాయ కమిషనర్, కార్యనిర్వణాధికారి కార్యాలయం ముందుకు లిఖిత పూర్వకంగా ఇవ్వవలసిందిగా సహాయకమీషనర్, కార్యనిర్వహణాధికారి గురువారం తెలియజేశారు.

పోటీ పరీక్షలకు కేంద్రంగా డా. లక్ష్మయ్య స్టడీ సర్కిల్

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇస్తూ పోటీ పరీక్షలకు కేంద్రంగా వినుకొండ లోని డాక్టర్ లక్ష్మయ్య స్టడీ సర్కిల్ ను నిలుపుతామని ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య పేర్కొన్నారు. గురువారం శ్రీ భ్రమర టౌన్ షిప్ జేనిత్ సిటిలోని డాక్టర్ లక్ష్మయ్య స్టడీ సర్కిల్ నందు గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో ప్రిలిమినరీలో ఉత్తీర్ణత సాధించి మెయిన్స్‌కు అర్హత పొందిన విద్యార్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. డాక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ వినుకొండ నుండి గ్రూప్ 2 కు శిక్షణ పొందగా 31 మంది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా తిరుపతిలో తమ అకాడమీ ద్వారా శిక్షణ పొందిన 34 మంది మెన్స్ కు అర్హత సాధించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి దేశంలోనే గర్వించదగ్గ ఉత్తమ విద్యాసంస్థగా ఘనత సాధిస్తామని డాక్టర్ లక్ష్మయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. వినుకొండను పెద్ద ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమన్నారు.

ఎన్నికలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

- పోలీసు శాఖ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా

విశాలాంధ్ర-నరసరావుపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల విధులలో పోలీస్ సిబ్బంది నిష్పక్ష పాతంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలని పోలీస్ ప్రత్యేక పరిశీలకులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా అన్నారు. నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను పీపీటీ ద్వారా వివరించారు. పోలింగ్ స్టేషన్లో కనీస వసతులు, సి విజిల్ యాప్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ తదితర అంశాలపై సుదీర్ఘంగా వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా ఈఎస్ఎంఎస్ విధులలో భాగంగా ఇప్పటివరకు రూ.139.51 లక్షల రూపాయలు సీజ్ చేసినట్లు వివరించారు. ఇంటి గ్రేటెడ్ చెక్పోస్టులు, ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టులు, జిల్లా సరిహద్దుల వద్ద తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం స్పెషల్ పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విధులు బాధ్యతగా వ్యవహరించాలని, రానున్న తరానికి మంచి సమాజాన్ని అందించేలా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులలో ఒక వర్గానికి గాని, ఒక రాజకీయ పార్టీకి గాని అనుకూలంగా వ్యవహరించ కూడదని, ఎన్నికల విధులలో అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ సంకభ్రత భాగ్చీ, గుంటూరు రేంజి ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ ఏశ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : మాజీ మంత్రి కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు నిర్వహించిన పట్టణ విస్తృత స్థాయి సమావేశంలో కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఖరి పై ప్రజలందరూ విసుగు చెంది ఉన్నారని, మన కూటమి ప్రభుత్వం రాగానే మనం చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ఎప్పుడు అలజడులు సృష్టించిన గట్టిగా పోరాడాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, దళిత, మైనారిటీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సవాళ్లు ప్రతి సవాళ్లతో ఢీ అంటే ఢీ అంటున్న ఎమ్మెల్యే కాసు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిడుగురాళ్లలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభలో 2019 ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలుగుదేశం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బీజేపీలను విమర్శించటం శోచనీయం అని యరపతినేని గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వము చేసిన అభివృద్ధి, తాము తీసుకువచ్చిన పలు పథకాల సంబంధించిన నిధులను తామే ఆ నిధులు సమకూర్చి పనులు చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటూ డంబాలకు పోతున్నారని ఏద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ముందు పిడుగురాళ్ల పల్వ రైజింగ్ మిల్లులపై ఉన్న కేసులు ఎత్తివేస్తామని, పిడుగురాళ్లకు త్రాగునీరు అందిస్తామని, ఆరు నెలలు బైపాస్ పూర్తి చేస్తామని ఇటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఎంతని సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నిజాలు చెప్పటానికి భయపడ్డారన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నేను ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటాడా? అంటూ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు బహిరంగ సవాల్ విసిరారు. ఒక గంట టైం ఇస్తున్నానని నీకు నిజంగా దమ్ముంటే నువ్వు కాసు బ్రహ్మానంద రెడ్డి వారసుడవైతే నేను విసిరిన సవాల్ స్వీకరించు లేకపోతే నోరు మూసుకుని కూర్చుని వుండు అని కాసు మహేష్ రెడ్డికి ఘాటైన హెచ్చరిక యరపతినేని చేశారు.2024 ఎన్నికలలో నిన్ను ఓడించి రాజకీయాల నుంచి రిటైర్మెంట్ ఇప్పించి గుంటూరులో కూర్చోబెట్టకపోతే నా పేరు మహేష్ రెడ్డి కాదు.. అంటూ మహేష్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. మరి వీరి సవాళు ఇట్లా ఉంటే గురజాల నియోజకవర్గ ఓటర్ మహా మహాశయుల చల్లని దీవెనలు ఎవరి మీద ఉంటాయోనని నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

రోడ్ షోను విజయవంతం చేయాలి : మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: "మేమంతా సిద్ధం" బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైసీపీ శ్రేణులకు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన ప్రసంగించారు. వైసీపీ సమావేశాలకు మద్యం పంపిణీ చేసే పరిస్థితి లేదన్నారు. జగన్ను చూస్తేనే అభిమానులకు కిక్కు ఎక్కుతుందన్నారు. నియోజకవర్గంలో ఆయన పర్యటన కని, విని, ఎరుగని రీతిలో జరగాలన్నారు. ధూళిపాళ్ళ నుండి రోడ్ షో ప్రారంభమవుతుం దని సత్తెనపల్లి చెక్ పోస్ట్ వద్దకు రాగానే రెండు వైపులా 12 క్రేన్‌లు, పట్టణ శివారులో కాలువ వద్ద మరో 12 క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మే 24 క్రేన్‌లతో భారీ గజమాలలు జగనన్నకు సత్కరించడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గంలో మూడోసారి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీరందరూ ఆశీర్వదించాలన్నారు. సమావేశంలో పట్టణ పార్టీ అధ్య క్షులు సహారా మౌలాలి, డాక్టర్ గీతా హసంతి, చలంచర్ల సాంబశివరావు, యార్డ్ చైర్మన్ పెండెం బాబూరావు, గుంటూరు యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మం డల, గ్రామ, నాయకులు ప్రజాప్రతినిధులు, వైసీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

ముస్లీంలు టీడీపీతోనే : మాజీ మంత్రి ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో ముస్లింలు అంతా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారన్నారు మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పులారావు అన్నారు. శాంతి, సహనంతో పాటు చేసి సహాయాన్ని ఎప్పటికీ మరిచిపోని వారంతా తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబును గెలిపించుకుని తీరతారని ఆయన స్పష్టం చేశారు. రంజాన్ తోఫా, షాదీఖానాలు, విదేశీ విద్య, స్వయం ఉపాధి. వ్యాపారాల కోసం ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చంద్రబాబు చేసిన కృషిని వారు ఎప్పటికీ మరిచిపోరన్నారు ప్రత్తిపాటి. గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించు కొని చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యాలయంలో వేడుకలను నిర్వహిం చారు. ముస్లీం సోదరులు అందర్నీ ఆత్మీయ ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : జూలకంటి బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-దుర్గి: రాష్ట్రాభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మాచర్ల అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఓబులేశునిపల్లె గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ప్రచార రథం పై నుంచి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. గ్రామంలో ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోదా వరి జలాలతో పల్నాడులో సాగు, త్రాగునీటి కష్టాలు తీర్చి చూపిస్తామన్నారు. తొలత పార్టీ శ్రేణులు బ్రహ్మారెడ్డికి క్రేన్ ద్వారా గజమాల వేసి బ్రహ్మరథం పట్టారు. మొగిలి బాలశ్రీను, వెలిదండి శ్రీనివాస రావు, రుద్రాల రవి తదితర ఉమ్మడి పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక శివయ్య భవన్ సీపీఐ ఆఫీసులో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ: "ఆ కాలం నాటి సమాజంలోని అసమానతని ముఖ్యంగా ఆనాటి సమాజంలో స్త్రీ వెనుకబాటు తనా నికి, అణిచివేతకు, విద్య, జ్ఞానం లేక పోవడం ప్రధాన కారణమని గ్రహించి స్త్రీ విద్యా కోసం కృషి చేశారు. జ్యోతిరావు పూలే సమాజంలోని అసమానతలను పోగొట్టటానికి అలాగేస్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షతను తొలగించడానికి ఆయన విశేషంగా కృషి చేశారు. ఆశాజనకమైన సమ సమాజ నిర్మాణం జరగాలంటే ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించాలని పూలే విశ్వసించాడు. బానిసత్వాన్ని, కులవివక్షతను నిశ్చితంగా విమర్శిస్తూ పూలే రాసిన గులాం గిరి సేద్యా గాడిపై చర్నాకోల వంటి రచనల అధ్యయనం బడుగు బలహీన వర్గాల సమాజాన్ని చైతన్యపరిచి వారి ఆలోచన విధానాన్ని ఈనాటికి ప్రభావితం చేస్తూనే ఉన్నాయని బూదాల శ్రీనివాసరావు జ్యోతిరావు పూలేను కొనియాడారు". ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉలవలపూడి రాము, పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, ఎస్.కె మస్తాన్‌వలి, సుబేదార్, యూనుస్, దార్ల సాంబ య్య, కొప్పెరపు మల్లికార్జున, కె అజయ్, సీహెచ్‌రవి, తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట : మహాత్మా జ్యోతి రావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతోత్సవాల స్ఫూర్తితో కుల నిర్మూలనా పోరాటాలను బలోపేతం చేద్దామని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ అన్నారు. కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట ఎన్‌జిఓ హోంలో జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ జయంతి సభను గురువారం నిర్వహించారు. ఈ సభలో ఈఎం స్వామి మాస్టారు, ప్రముఖ న్యాయవాది హరీష్ కుమార్, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంబాల ఏడుకొండలు, కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య, సీహెచ్ రాజశేఖర్, కొయ్యలమూడి జయమ్మ పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు పూలే, అంబేడ్కర్‌లకు నివాళులర్పించారు.

పిడుగురాళ్ల : ఇండియా బ్లాక్ ఆధ్వర్యములో పిడుగురాళ్ల పట్టణంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీయగూర యలమందా రెడ్డి, సీపీఐ, సీపీఎం పార్టీ నాయకులు పూలే విగ్రహానికి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా యలమందారెడ్డి మాట్లా డుతూ జ్యోతిరావు పూలే బలహీన వర్గాల్లో జన్మించినప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించి ఆనాడు ఉన్న సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడినట్లు తెలిపారు. సమాజానికి విద్య ఎంత అవసరమో స్త్రీలకు విద్య అవసరమని గుర్తించి తన ఇంటి నుండి భార్యకు విద్య నేర్పి అనేక విద్యా సంస్థల ద్వారా ప్రజలకు విద్యాదానం చేసిన మహానుభావుడని ఆయన కొనియాడారు. సీపీఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సనాతన ధర్మాన్ని తిరోగమనానికి తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తుందని, కులాన్ని, మతాన్ని, ప్రాంతాలను రెచ్చగొడుతూ ప్రజల్లో చీలికలు సృష్టిస్తున్నారని, దేశ భవిష్యత్తు కోసం బీజేపీకి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇచ్చే పార్టీలను ఓడించాలని ఇండియా బ్లాక్ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణ నాయక్, దళిత బహుజన పార్టీ నాయకులకు జొన్నగడ్డ యోహాను, మహిళా సంఘం నాయకులు సుజాత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

దుర్గి: మండలంలోని ముటుకూరు యస్సీ కాలనీలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగా జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్మ కారుల సంఘం నాయకులు పులిమెల నాగేశ్వరరావు, మరియదాసు దాసు, శేషయ్య, చిన చంద్రయ్య, పల్లె ఏసుపాదం మొదలగువారు పాల్గొని నివాళ్ళులు అర్పించారు.

వినుకొండ : స్థానిక వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నందు గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ స్థాయి నాయకులు, పాల్గొన్నారు.

మాచర్ల: సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 97వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పూలే సామాజిక తత్వవేత్త అని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, బలహీనవర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన మహనీయుడన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న మాచర్ల ఏసోబు, మల్లికార్జున రవు, చందు గౌడ్ తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జామ తోట రైతును పరామర్శించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో జామ తోట ప్రమాదవశాత్తు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు గురువారం నాదెండ్ల నాగేశ్వరరావు, చిలకా పూర్ణ జామ తోటను సందర్శించి, జామ తోట వేసిన రైతులను పరామర్శించారు. వారితోపాటు జనసేన పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో బీఎస్ఎఫ్ ఫోర్స్ కవాతు

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెద్ద కూరపాడు గ్రామాల్లో బిఎస్ఎఫ్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ ఎలక్షన్ సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఆయన సూచించారు. కేంద్ర బలగాలు గ్రామాల్లో పర్యటిస్తున్నారని వారికి సహకరించాలని కోరారు. సమస్యాత్మక గ్రామాల్లో వారు పర్యటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామానాయక్, మురళి, రమేష్, కరీముల్లా పాల్గొన్నారు.

సుందర రాజు ఫాదర్ గురుత్వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండలం కేంద్రమైన ఆర్‌సీఎం ముగ్గురు రాజుల దేవాలయంలో విచారణ గురువుగా పనిచేస్తున్న పుట్టి సుందర రాజు ఫాదర్ 40వ గురుత్వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం ముగ్గురు రాజుల దేవాలయంలో అభినందన మాల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుండి పీఠాధిపతులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిషప్ చిన్న బత్తిన భాగ్యయ్య పాల్గొన్నారు. ఫాదర్ సుందర్ రాజును ప్రత్యేకంగా శాలువాలతో భాగ్యయ్య సత్కరించారు. అనంతరం భాగ్యయ్య సుంద రజు ఫాదర్ భక్తులు దీవించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు విచారణ పరిధిలోని క్రైస్తవులు పాల్గొని పుట్టి సుందరరాజును సత్కరించారు.

నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర-శావల్యాపురం: ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ చల్లా సురేష్ తెలిపిన వివరాల మేరకు బొందిలిపాలెం రామాలయం సమీపంలో నివాసముంటున్న పసుమర్తి వెంకట్రావు, ఆయన భార్య యశోద వేసవికాలం కావడంతో బుధవారం రాత్రి తలుపులు తీసి ఇంటిలో నిద్రిస్తున్నారు. వెంకట్రావు తండ్రి శ్రీనివాసరావు వరండాలో నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి 12గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి శ్రీనివాసరావు పడుకొన్న మంచం ప్రక్కగా గదిలోకి వెళ్ళి నిద్రిస్తున్న యశోద మెడలో ఉన్న సుమారు 3 సెవర్ల బంగారు గొలుసుని లాక్కొని పరారయ్యారు. గురువారం ఉదయాన్నే బాదితులు శావల్యాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగిలించిన బడిన బంగారు గొలుసు విలువ సుమారు లక్షన్నర ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి ముగ్గురోడ్డులో పార్టీ కార్యాలయంలో జ్యోతి రావు పూలే చిత్ర పటానికి జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపన అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనిల్, జైభీమ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-రెంటచింతల: పవిత్ర ఖురాన్ గ్రంథం ఉద్భవించిన మాసంలో ముస్లిం సోదరులు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అనంతరం ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు పూజల రామయ్య, ఉమా, ఎంపీపీ సంపూర్ణమ్మ, పల్నాడు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దాసరి చౌడేశ్వరి పాల్గొన్నారు.

వినుకొండ : ముస్లీం సోదరుల పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా గురువారం వినుకొండ పట్టణంలోని తిమ్మాయిపాలెం రోడ్‌లో గల ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదరులతో కలిసి పార్థనా కార్యక్రమంలో పాల్గొని, సోదరీమణులందరికీ వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో కఠిన నిర్ణయాలతో ఉపవాసాలు ఉండి ఆ అల్లాను ప్రాదించే ప్రతి ప్రాధనా అల్లా విని, వారి కోరికలను నేరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

వినుకొండ : రంజాన్ ఈద్ ముబారక్ పండుగా శుభాకాంక్షలు తెలుపుతు వినుకొండ ఆర్టిస్టు ప్రసాదరావు మాట్లాడుతూ గురువారం గొప్పగా ఉపవాసం కఠినంగా నియమా నిష్ఠలతో ఉండి 40 రోజుల దీక్ష ముగించుకున్న ఆ అల్లా దేవుని కృప పొందుతున్న ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లీం సోదరుల సాంప్రదాయం ఉట్టిపడేలా చిత్రీకరించిన బొమ్మను అంకితం చేస్తున్నట్టు తెలిపారు.

రెంటచింతల: మండలంలోని రెండు గ్రామాలలో బుధవారం టీడీపీ నేతలు రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. తుమ్మకోటలో జరిగిన విందులో మాచర్ల టీడీపీ ఇన్ ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ముస్లీంలతో కలిసి నమాజ్ చేశారు. ఇఫ్తార్ విందు వడ్డించారు. పశర్లపాడులో జరిగిన విందులో టీడీపీ నేతలు పోట్ల సతీష్, పఠాన్ జాన్సీరా, ఫరాన్ ఖాన్, నమీషా, పెద్ద సంఖ్యలో నేతలు పాల్గొన్నారు.

విజయపురిసౌత్: రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం విజయపురి సౌత్‌లో ఘనంగా నిర్వహించారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గాలో ముస్లీంలు ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీం మత గురువు ఇమామ్ అబ్దుల్ గఫూర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మసీదు అధ్యక్షుడు ఎస్ రహంతుల్లా, వినయతుల్లా, జాని, అబ్దుల్ సలాం, ఎండీ ఆన్వర్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గి: మండలంలో రంజాన్ పండుగను గురువారం ముస్లీమ్ సోదరులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఇమామ్ షేక్ రఫీ మహామ్మద్ ప్రవక్త సందేశాన్ని తెలియజేశారు. ఒకరినొక్కరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సత్తెనపల్లి: రంజాన్ పర్వదిన సందర్భంగా సత్తెనపల్లి ఈద్గా వద్ద మాజీ మేయర్ కన్నా నాగరాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ, పట్టణ మైనారిటీ నాయకులు, పాల్గొన్నారు.

రొంపిచర్ల: మండలంలో గురువారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం ఈ పండుగను వైభవంగా జరుపుకున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో గల మసీదులను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ముస్లీం సోదరులు ఒక్కరికొక్కరు ఈద్ ముబారక్ చెప్పుకొని ఆలింగ నం చేసుకొన్నారు. మండలంలో గోగులపాడు, అలవాల, విప్పర్లపల్లి, మునమాక, అన్నవరం, రొంపిచర్ల, సంతగుడిపాడు, కర్లకుంట, బుచ్చిపాపన్న పాలెం, విప్పర్ల, కొత్తపల్లి, ఎడ్వర్డ్ పేట తదితర గ్రామాలలో గల ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం పెద్దలు ఈ పండుగ విశిష్టత గురించి వివరించారు. అనంతరం పేదలకు తమకు తోచిన విధంగా దానధర్మాలు చేశారు.

చిలకలూరిపేట: నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం ముస్లీంలు రంజాన్ పండుగను గురువారం ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలు, గ్రామాల నుంచి, తరలి వచ్చిన ముస్లింలు అడ్డరోడ్డు సెంటర్లో ఉన్న ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు, చేశారు. రంజాన్ సందేశాన్ని ముఫ్తి 'ఖలీల్ ఖాన్ వినిపించారు. ప్రార్థనలనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని కాకిరాల గ్రామానికి చెందిన 15 కుటుంబాలు టీడీపీ వీడి వైసీపీలోకి చేరారు. గురువారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వినుకొండ : వినుకొండ నియోజకవర్గంలోని నూజండ్ల మండలం జంగాలపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ఆధ్వర్యంలో గురువారం వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినుకొండ రూరల్ మండలం విఠం రాజుపల్లి గ్రామం నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు విను కొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలోకి చేరారు. పార్టీ చేరిన ప్రతి ఒక్కరూ వైసీపీ పార్టీ కుటుంబ సభ్యులకి, తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని బొల్లా తెలిపారు.

టీడీపీలోకి 10 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని ఓర్వకల్లు గ్రామ వైఎస్ఆర్‌సిపి పార్టీకి చెందిన 10 కుటుంబాల వారు రుద్రవరం గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సంఘం డైరీ మాజీ చైర్మన్ కిల్లార్ రాజన్న బాబు, అచ్చెంపేట మండల అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం, దెబ్బయ్య, నల్లమేకల వెంకటేశ్వరరావు, మొక్కపాటి గిరిబాబు తదితరుల పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ నేతల ప్రచారం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో టీడీపి నేతలు ఇంటింటికీ బాబు ష్యూరిటీ-భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చే హామిలన్నింటిని స్థానికులకు కరపత్రాల ద్వారా వివరించారు. విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంటేశ్వర్లు చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.